వలంటీర్ల సేవలకు సెల్యూట్


వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

• ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి

గుంతకల్లుటౌన్: 'సూర్యోదయం కంటే ముందు అవ్వా,తాతల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందిస్తున్నారు. కరోనా లాంటి ఆపత్కాలంతో పాటు ప్రజలకు ఏ చిన్న సమస్య వచ్చినా మేమున్నామని భరోసానిస్తున్న వలంటీర్లకు సెల్యూట్' అంటూ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి వారి సేవలను కొనియాడారు. శనివారం పట్టణంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్కూల్ ఆవరణలో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన ఎమ్మెల్యే వైవీఆర్ 27 నుంచి 35 వార్డుల పరిధిలో పనిచేస్తున్న 104 మందిలో మౌనిక అనే వలంటీర్‌కు సేవారత్న, మిగిలిన వారందరికీ సేవామిత్ర అవార్డులు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే వైవీఆర్ మాట్లాడుతూ వలంటీర్లు జగనన్న సైనికులన్నారు. రాజకీయ పార్టీ పెట్టిన నాయకుడెవరైనా తనను గెలిపిస్తే అధికారంలోకి వచ్చాక ప్రజలకు ఏం చేస్తామో చెప్పాల్సింది పోయి సీఎం జగన్‌ను ఓడించడానికి ఎవరితోనైనా చేతులు కలుపుతానని జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యానించడం సిగ్గుచేటని ఎమ్మెల్యే వైవీఆర్ అన్నారు. పవన్ కళ్యాణ్ మజ్జిగలో ఈగలాంటోడని ఎద్దేవా చేశారు. వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, కమీషనర్ బండిశేషన్న, మాజీ చైర్మన్ రామలింగప్ప, కౌన్సిలర్లు మహాలక్ష్మి, చాముండేశ్వరి, మెహరున్నీసా, జేసీబీ.చాంద్‌బాషా, బి.నగేష్, వై.సుధాకర్, సుమోబాషా, ప్రభాకర్,రవీంద్ర, వార్డు సచివాలయాల పట్టణ కన్వీనర్లు జింకల రామాంజనేయులు, ఎండీ.ఖలీల్, కోఆప్షన్‌సభ్యులు ఫ్లయింగ్‌మాబు, నూర్‌నిజామి, ఆర్‌ఓ నాసిర్‌హుసేన్, మెప్మా టీపీఆర్‌ఓ మోహన్, వార్డు ఇన్‌ఛార్జ్‌లు, గృహసారథులు, సచివాలయాల కన్వీనర్లు పాల్గొన్నారు.

గుంతకల్లు రూరల్: వలంటీర్ల సేవలు వెలకట్టలేనివని ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రశంసించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఉత్తమ సేవలు అందించిన వలంటీర్లను సేవామిత్ర, సేవా రత్న అవార్డులతో సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల లబ్ధి చేకూరిందంటే అందులో వలంటీర్లదే ప్రధాన పాత్ర అన్నారు. వలంటీర్ వ్యవస్థను ప్రారంభించిన మొదట్లో ప్రతిపక్ష పార్టీలు రాజకీయ లబ్ధికోసం అంటూ విమర్శించారని, కానీ ఆ వలంటీర్ల గొప్పతనం వల్లనే ఈరోజు దేశంలోని అన్ని రాష్ట్రాలు మన రాష్ట్రం వైపు చూస్తున్నాయని గుర్తు చేశారు. ఎంపీడీవో జాషువా, ఈవోఆర్డీ బారన్ సాహెబ్, ఎంపీపీ బీవీ మాధవి, జెడ్పీటీసీ కదిరప్ప, మండల కన్వీనర్ మోహన్‌రావు, కోఆప్షన్ సభ్యుడు సిపాయిబాషా, సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు

• ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

యాడికి: గ్రామ/వార్డు సచివాలయ వ్యవస్థతో ప్రజల చెంతకే ప్రభుత్వ సేవలు అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి అన్నారు. శనివారం తాడిపత్రి మండలం వెలమకూరు, బొడాయి పల్లె, హీరాపురం, హుసేనాపురంలో ప్రజా సంక్షేమ పాదయాత్ర సాగింది. ఆయా గ్రామాల్లో సర్పంచులు మీనా, రామాంజనమ్మ, వరలక్ష్మి, తాడిపత్రి మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఆర్సీ ఓబుళరెడ్డి, నాయకులు మురళీరెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సచివాలయ, వలంటీర్ వ్యవస్థలతో గాంధీ గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని జగనన్న నిజం చేశారన్నారు. ప్రతి 50 కుటుంబాలకు ఒక వలంటీర్‌ను నియమించి ప్రజల యోగక్షేమాలను చూస్తున్నారన్నారు. ఎలాంటి విపక్ష లేకుండా సుపరిపలన సాగుతోందన్నారు. నవరత్నాల రూపంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయా లేదా అని ఆయా గ్రామాల్లో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గత పాలనలో జన్మభూమి కనుసన్నల్లోనే ప్రజలకు సంక్షేమ పథకాలు అందేవని, నేడు జగనన్న పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. ప్రతి నెలా 1వ తేదీనే తెల్లవారక ముందే ఇంటి వద్దకే పింఛన్ అందిస్తున్నామన్నారు. తాడిపత్రి, యాడికి, పెద్దవడుగూరు, పెద్దపప్పూరు మండలాల నుంచి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి ఎమ్మెల్యేకు సంఘీ భావం తెలిపారు. ఎమ్మెల్సీ చల్లా భగీరథ రెడ్డి భార్య నంద్యాల జిల్లా అవుకు జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి బొడాయి పల్లె వద్ద ఎమ్మెల్యేతో కలిసి నడిచారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు కేతిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నాగేశ్వరరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ హరినాథరెడ్డి, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కంచం రామ్మోహనరెడ్డి, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సజ్జలదిన్నె రాజు, నాయకులు ప్రతాప్‌రెడ్డి, రామాంజులరెడ్డి, సుంకిరెడ్డి, గురుశంకర్, డీలర్ రామకృష్ణారెడ్డి, వెంకటరమణ, లక్ష్మీనారాయణ, రామిరెడ్డి, గుడిపాడు వెంకటరామి రెడ్డి పాల్గొన్నారు.


బొడాయిపల్లెలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి సంఘీభావం తెలిపిన అవుకు జెడ్పీటీసీ చల్లా శ్రీలక్ష్మి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు


కందికాపులలో సంక్షేమ లబ్ధిని తెలియజేస్తున్న ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

• ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి

పుట్లూరు: పార్టీలు, వర్గాలు చూడకుండా అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి అన్నారు. శనివారం మండలంలోని కందికాపుల, చింతకుంటలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పథకాలు రావాలంటే జన్మభూమి కమిటీల సిఫార్సులు తప్పనిసరిగా ఉండేవని, జగనన్న ప్రభుత్వంలో సిఫార్సులకు తావులేకుండా అర్హందరికీ సంక్షేమ పథకాలు అందుతునాయన్నారు. జగనన్న గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి రాష్ట్రంలో నవశకానికి నాంది పలికారన్నారు. ప్రజలు మండల కేంద్రాలకు వెళ్లాల్సిన పని లేకుండా గ్రామాల్లోనే అన్ని ప్రభుత్వ సేవలను అందించే విధంగా వ్యవస్థను పటిష్టపరిచారన్నారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ఆలోచించే జగనన్న ఎన్నికల్లో హామీలను అమలు చేస్తూ ప్రజల గుండెల్లో నిలిచారన్నారు. పంటలకు ఉచిత బీమా సౌకర్యం కల్పించడంతో పాటు పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తున్నారన్నారు. ఆర్బీకేల ద్వారా గ్రామాల్లోనే విత్తనాలు, ఎరువులు అందిస్తున్నారని తెలిపారు. అనంతరం ఆయా గ్రామాల్లో ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా అందించిన లబ్ధిని వివరిస్తూ బ్రోచర్‌ను అందజేశారు. వచ్చు ఎన్నికల్లో జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ భూమిరెడ్డి రాఘవరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ మూలి వెంకటరామిరెడ్డి, మండల కన్వీనర్ నాగేశ్వరరావు, సర్పంచ్‌లు ఓబుళేషు, మహేశ్వరరెడ్డి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, కంచెం శ్రీనివాసులరెడ్డి, మల్లికార్జున, వెంకటశివారెడ్డి, బాలసుబ్బారెడ్డి, నలిబులెప్ప, గోపాల్, చంద్ర, హరిక్రిష్ణరెడ్డి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

పామిడిలో వడగండ్ల వర్షం

పామిడి: పట్టణంలో శనివారం రాత్రి వడగండ్ల వర్షం పడింది. అంతకుముందు బలమైన ఈదురు గాలులు, ఉరుములతో కూడిన వాన గంటన్నర పాటు కురిసింది. ఈవర్షానికి లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలమయమయ్యాయి. దీంతో పాదచారులు, వాహనచోదకులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. బలమైన ఈదురుగాలులకు డాబారేకులు ఎగిసిపడ్డాయి. చెట్ల కొమ్మలు విరిగిపడ్డాయి. విద్యుత్ అంతరాయంతో ప్రజలు ఉక్కపోతకు గురయ్యారు.

క్లుప్తంగా

బైక్ రైడర్‌కు సన్మానం


బాలును సన్మానిస్తున్న ఆలూరు సాంబశివారెడ్డి

నార్పల: బైక్‌పై దేశాన్ని(175 రోజుల్లో 10 వేల కి.మీ) చుట్టేసిన బైక్ రైడర్ బాలును ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి క్యాంపు కార్యాలయంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైక్ రైడింగ్‌లో ఉన్న సమస్యలతో ఎవరూ బైక్‌పై దేశాన్ని చుట్టేయడానికి సాహసించరన్నారు. కానీ నార్పలకు చెందిన బాలు లడక్ వరకూ వెళ్లి ఎందరికో ఆదర్శంగా నిలిచాడన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ తన కార్యాలయంలో బాలును సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు డొక్క కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ


ఫక్రుద్దీన్ మృతదేహం వద్ద శ్రద్ధాంజలి ఘటిస్తున్న పామిడి వీరా

పామిడి: పట్టణంలోని చైతన్యకాలనీలో శనివారం బేల్దార్ ఫక్రుద్దీన్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఏడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ ఎం.వీరాంజనేయులు ఫక్రుద్దీన్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, బోయ సుధాకర్, అంజి, బాబా, కిట్టయ్య, నరసింహులు, పెద్ద వెంకటేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

'ఆర్‌ఆర్‌ఆర్' ప్రారంభం


కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ డీఈ వెంకటసుబ్బయ్య

తాడిపత్రి టౌన్ : స్థానిక పాత బీఎస్ఎన్ఎల్ కార్యాలయ ఆవరణలో శనివారం రెడ్యూస్, రియూజ్, రీ సైకిల్ (ఆర్‌ఆర్‌ఆర్) కార్యక్రమాన్ని మున్సిపల్ మేనేజర్ రాజేశ్వరీబాయి, డీఈ వెంకటసుబ్బయ్య ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో పాత మున్సిపల్ కార్యాలయం, కొత్త మున్సిపల్ కార్యాలయం, బీఎస్ఎన్ఎల్ సచివాలయాల్లో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశామని, జూన్ 4వ తేదీ వరకు కార్యక్రమం కొనసాగనున్నట్లు తెలిపారు. ఇళ్లల్లో నిరుపయోగంగా ఉన్న దుస్తులు, బూట్లు, చెప్పులు, టోపీలు, పరుపులు, దుప్పట్లు, పుస్తకాలు, బ్యాగులు, పిల్లలు ఆడుకోనే బొమ్మలు, మంచాలు, బెంచీలు తదితర వాటిని ఆయా వార్డు సచివాలయ కేంద్రాల్లో ఇవ్వాలని ప్రజలను కోరారు. శానటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, అధికారులు సతీష్, శ్రీకాంత్, సచివాలయ, మెప్మా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలపై అధికారుల నిలదీత


అంగన్‌వాడీ కేంద్రం భవన వినియోగంపై ప్రశ్నిస్తున్న ఎంపీటీసీ ఆదినారాయణరెడ్డి

యల్లనూరు: పలు సమస్యలపై ప్రజాప్రతినిధులు అధికారులను నిలదీశారు. శనివారం ఎంపీపీ గంగాదేవి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించారు. అచ్చుతాపురం అంగన్‌వాడీ కేంద్రం 2008లో నిర్మించారని ఇప్పటి వరకు వినియోగంలోకి రాలేదని ఎంపీటీసీ ఆదినారాయణరెడ్డి సభ దృష్టికి తెచ్చారు. చిత్రావతి నదిలో బోరు తవ్వి తాగునీటి పైపులైను ఏర్పాటు చేశామని ప్రభుత్వ బోరు మోటారు, విద్యుత్తు లైను ఏర్పాటు చేయాలని తిరుమలాపురం సర్పంచ్ రామాంజులరెడ్డి అధికారులను కోరారు. అధికారులు తమ శాఖల ప్రగతిని చదివి వినిపించారు. ఇదిలా ఉండగా మండలంలో 21 పంచాయతీలు ఉండగా కేవలం ముగ్గురు సర్పంచులు మాత్రమే హాజరుకావడం చర్చనీయాంశంగా మారింది. అధికారుల సమన్వయ లేమి ఇందుకు కారణమని విమర్శలు వ్యక్తమయ్యాయి. జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రంగయ్య, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ కొండన్న, ఎంపీటీసీలు తిమోతి, తిరుమలాపురం, వేములపల్లి సర్పంచులు రామాంజులరెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, పెద్దనాగరాజు, తహసీల్దార్ రమాదేవి, ఏఓ రామకృష్ణుడు, ఎంఈఓ చంద్రశేఖర్, విద్యుత్ శాఖ ఏఈ పద్మనాభరెడ్డి, హెచ్‌ఓ ఫజులున్నీసాబేగం తదదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించండి


ఎంఓయూ కుదుర్చుకున్న కాంట్రాక్టర్‌కు నగదు చెల్లిస్తున్న అధికారులు, లబ్ధిదారులు

గుంతకల్లుటౌన్: నవరత్నాలు–పేదలందరికీ ఇళ్లు పథకం థర్డ్ ఆప్షన్ కింద ఇళ్లు మంజూరైన లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులను ఈ నెల 22 నుంచి ప్రారంభించాలని ఆర్‌డీఓ రవీంద్ర, మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న కాంట్రాక్టర్‌కు సూచించారు. శనివారం సాయంత్రం కౌన్సిల్‌హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇళ్లు మంజూరైన 50 మంది లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులను చేపట్టేందుకు గానూ శశిధర్ అనే కాంట్రాక్టర్ అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. లబ్ధిదారులు డ్వాక్రా సంఘాల్లోని సభ్యులు కావడంతో మెప్మా ద్వారా వారికి రూ.35 వేల రుణాన్ని అందజేశారు. అధికారులు మాట్లాడుతూ పేదల సొంతింటి కలను సాకారం చేయాలన్నదే సీఎం జగన్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. పనుల్లో నాణ్యత పాటించడంతోపాటు, సకాలంలో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో మెప్మా టీపీఆర్‌ఓ మోహన్, సీఎంఎం భవానీ, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పామిడి: పట్టణంలోని జగనన్న కాలనీలో శనివారం ఈఓఆర్డీ బీవీ శశికళ పర్యటించారు. ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. హౌసింగ్ ఏఈ అశ్వర్థ, పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వలంటీర్లకు పురస్కారాలు



వలంటీర్‌కు సేవా పురస్కారం అందజేస్తున్న దృశ్యం

పెద్దపప్పూరు: ముచ్చుకోట, అమ్మలదిన్నె గ్రామ సచివాలయాల్లో శనివారం వలంటీర్లకు వందన కార్యక్రమం నిర్వహించారు. ఎండీఓ రామకృష్ణ, తహశీల్దార్ షర్మిల, ఎంపీటీసీ సభ్యులు, గ్రామ సర్పంచులు, గ్రామ కార్యదర్శుల సమక్షంలో సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర పురస్కారాలు సాధించిన వలంటీర్లకు శాలువాలు, మెడల్స్‌తో సత్కరించారు. ఈసందర్భంగా వారు వలంటీర్ల సేవలను కొనియాడారు.

403 మంది వలంటీర్లకు పురస్కారాలు


గుత్తి: వలంటీర్ల సేవలకు గుర్తింపుగా రాష్ట్ర ప్రభుత్వం సేవా మిత్ర, సేవా రత్న, సేవా వజ్ర అవార్డులు ప్రదానం చేయనుంది. గుత్తి మున్సిపాలిటీలో మొత్తం 224 మందికి సేవా మిత్ర అవార్డులు, ఐదుగురి(రమ్య, రాజశేఖర్ రెడ్డి, రమాదేవి, మైఖేల్, సాయి ప్రియ)కి సేవా రత్న అవార్డులు దక్కాయి. గుత్తి రూరల్‌లో మొత్తం 179 మందికి సేవా మిత్ర అవార్డులు దక్కాయి. అబ్బేదొడ్డికి చెందిన హనుమంత రెడ్డికి సేవా వజ్ర, వన్నేదొడ్డికి చెందిన కౌసల్య, పి.ఎర్రగుడికి చెందిన శంకర్, జక్కల చెరువుకు చెందిన సూర్యనారాయణ, రజాపురానికి చెందిన రాజశేఖర్‌కు సేవా రత్న అవార్డులు దక్కాయి. ఈ నెల 23న ఎమ్మెల్యే వై. వెంకటరామిరెడ్డి చేతుల మీదుగా వలంటీర్లకు పురస్కారాలు అందించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసులు, ఎండీఓ చిట్రా శ్రీనివాసులు శనివారం తెలిపారు.

గుండె పోటుతో వీఆర్‌ఏ మృతి


ఏసు(ఫైల్)

యాడికి: తహసీల్దార్ కార్యాలంలో విధులు నిర్వహిస్తున్న వీఆర్‌ఏ ఏసు (60) గుండెపోటుతో శనివారం మృతి చెందాడు. సాయంత్రం విధులు ముగిసిన తర్వాత ఇంటికి వెళ్లిన ఏసు బజారుకు పోయాడు. అక్కడ అంగడి వద్ద కూర్చొన్న ఏసు ఒక్కసారిగా కుప్పకూలి కిందపడిపోయాడు. గమనించిన స్థానికులు వెంటనే యాడికి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడికి భార్య, కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఏసు మృతికి మండల ప్రజలు సంతాపం తెలియజేశారు. ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు.

పామిడమ్మకు పల్లకీ వితరణ


పామిడమ్మకు అందించిన పల్లకీ

పామిడి: పామిడమ్మవీధిలోని పామిడమ్మకు శనివారం సాయంత్రం విశ్వబ్రహ్మణుడు హంపాపురం బ్రహ్మయ్య ఆచారి కుటుంబం పల్లకీ వితరణగా ఇచ్చింది. బ్రహ్మయ్య తన సొంత డబ్బుతో తానే అమ్మవారి పల్లకీ సేవ కోసం పల్లకీ తయారు చేశారు. ప్రత్యేక పూజల అనంతరం పల్లకీని తన ఇంటి వద్ద నుంచి ఊరేగింపుగా తీసుకొచ్చి ఆలయంలో అందజేశారు.

ఆలయాలను సందర్శించిన ఎస్పీ


ఎస్పీ దంపతులకు చింతల వేంకటరమణస్వామి జ్ఞాపికను అందజేస్తున్న దృశ్యం

తాడిపత్రి టౌన్: ప్రసిద్ధిగాంచిన తాడిపత్రిలోని బుగ్గరామలింగేశ్వరస్వామి, చింతల వేంకటరమణ స్వామి ఆలయాలను కుటుంబసభ్యులతో కలసి ఎస్పీ శ్రీనివాసరావు శనివారం సందర్శించారు. తొలుత వేంకటరమణ స్వామి ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకుడు మురళీస్వామి, పాలక మండలి చైర్మన్ బాణా నాగేశ్వరరావు, సభ్యులు స్వాగతం పలికారు. విశేష పూజల అనంతరం స్వామి శేష వస్త్రాలను, తీర్థ ప్రసాదాలు, జ్ఞాపికను అందజేశారు. ఆలయ విశేషాలను వివరించారు. అనంతరం బుగ్గరామలింగేశ్వరస్వామి, ఆలూరు కోన రంగనాథస్వామి ఆలయాలను సందర్శించి, ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట డీఎస్పీ గంగయ్య, పోలీసు సిబ్బంది ఉన్నారు.

గేట్స్ విద్యార్థులకు ఉద్యోగాలు


ఉద్యోగాలకు ఎంపికైన గేట్స్ విద్యార్థులు

గుత్తి: పట్టణ శివారులోని గేట్స్ ఇంజనీరింగ్ కాలేజీ విద్యార్థులు నలుగురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. గేట్స్ కాలేజీలో సోనాటా కంపెనీ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించింది. ఇందులో ఈఎస్ఈ, ఈసీఈ విభాగాలకు చెందిన విద్యార్థులు అర్షియ, అమ్మాజాన్, కృష్ణతేజ, నవీన్ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి సోనాటా కంపెనీ రూ.4 లక్షల చొప్పున వార్షిక వేతనం ఇవ్వనుంది. ఉద్యోగాలకు ఎంపికైన నలుగురిని గేట్స్ కాలేజీ కరస్పాండెంట్ వీకే పద్మావతమ్మ, ఎండీ రఘునాథ్ రెడ్డి, డైరెక్టర్ వీకే వాణి, ప్రిన్సిపాల్ డాక్టర్ సూరయ్య, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ తన్వీర్, హెచ్‌ఓడీలు అభినందించారు.

ఇద్దరు మహిళలకు తీవ్ర గాయాలు

గుత్తి: కొజ్జేపల్లి సమీపంలో శనివారం తెల్లవారుజామున ఆటో బోల్తా పడి ఇద్దరు మహిళలు గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే.. తాడిపత్రికి చెందిన వసుంధర, వసంతలత తో పాటు మరో ముగ్గురు ఆటోలో కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో కొజ్జేపల్లి సమీపంలో ఆటో అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో వసుంధర, వసంతలతకు తీవ్ర గాయాలయ్యాయి. మొదట వారిని గుతి ప్రభుత్వాసుపత్రికి తర్వాత అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

తాడిపత్రి అర్బన్: సెబ్ అధికారులు జరిపిన దాడుల్లో 10 లీటర్ల కర్ణాటక మద్యం పట్టుబడింది. సెబ్ అధికారి విజయ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు. ఈసందర్భంగా ఏపీ02 ఏఆర్ 9081 నెంబరు గల ద్విచక్రవాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో 10 లీటర్ల ఓల్డ్ అడ్మిరల్ కర్ణాటకకు చెందిన మద్యాన్ని గుర్తించారు. మద్యం, బైక్‌ను స్వాధీనం చేసుకుని మద్యాన్ని తరలిస్తున్న రాగితోటపాలెంకు చెందిన నరసింహను అరెస్టు చేసినట్లు సెబ్ అధికారి విజయ్‌కుమార్ తెలిపారు

ఎంపీడీఓగా తేజోత్స్న



గార్లదిన్నె: స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓగా తేజోత్స్న శనివారం బాధ్యతలు స్వీకరించారు. బుక్కరాయసముద్రం నుంచి డిప్యుటేషన్‌పై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పని చేస్తున్న విజయభాస్కర్ బుక్కరాయసముద్రానికి బదిలీఅయ్యారు. కొత్త ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తానన్నారు. .

ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

పామిడి: స్థానిక మోడల్‌స్కూల్‌లో 2023–24కుగాను జూనియర్ ఇంటర్‌లో ప్రవేశానికి ఆన్‌లైన్‌లో ఈనెల 22 నుంచి మే 6 వరకూ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ అరుణ శనివారం తెలిపారు. పాఠశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీ, సీఈసీ గ్రూపులన్నాయని తెలిపారు. http://apmsa p.gov.in/apms/ వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్ దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందన్నారు.

నీరు రంగు మారిందని ఆందోళనొద్దు


ఎస్ఎస్.ట్యాంక్‌లో రంగుమారిన నీటిని పరిశీలిస్తున్న దృశ్యం

గుంతకల్లుటౌన్: మున్సిపల్ సమ్మర్‌స్టోరేజీ ట్యాంకుల నుంచి పట్టణ ప్రజలకు సరఫరా చేస్తున్న రంగు మారిన నీటి వల్ల ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న తెలిపారు. శనివారం మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్.భవాని, వైస్ చైర్‌పర్సన్ నైరుతిరెడ్డి, కమిషనర్, ఇంజినీరింగ్ అధికారులు, కౌన్సిలర్లు కొత్త ఎస్ఎస్.ట్యాంకులో రంగుమారిన నీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ విలేకర్లతో మాట్లాడుతూ వాతావరణంలో చోటుచేసుకున్న మార్పులు, అధిక ఉష్ణోగ్రతలతో తాగునీరు ఆకుపచ్చ రంగులోకి మారిందన్నారు. ఈ నీటిని పరీక్షల నిమిత్తం రెండు దఫాలుగా ల్యాబ్‌లకు పంపించామన్నారు. అయితే ఈ నీటిని తాగినా, వాడుకున్నా ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తవని నిపుణులు తేల్చారన్నారు. నీటిని రోజూ బాగా శుద్ధి చేసి ప్రజలకు సరఫరా చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. రంగుమారిన నీరు యథా స్థానానికి రావడానికి నిపుణుల సూచన మేరకు నాలుగు రోజులకోసారి తగిన మోతాదులో కాపర్ సల్ఫేట్‌ను కలుపుతున్నట్లు వెల్లడించారు. నీటిని కాచి వడబోసి తాగాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మున్సిపల్ మాజీ చైర్మన్ రామలింగప్ప, కౌన్సిలర్లు సుధాకర్, మహాలక్ష్మి, మెహరున్నీసా, సుమోబాషా, కోఆప్షన్‌సభ్యుడు ఫ్లయింగ్ మాబు, వార్డు ఇన్‌చార్జ్‌లు వెంకటేష్, వీరేష్, మస్తాన్, డీఈ హేమచంద్ర, ఏఈ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలకు అడ్డుకట్ట వేద్దాం


సిబ్బందికి పుస్తకాలు అందజేస్తున్న ఎంపీపీ సునీత


మాట్లాడుతున్న జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ

బుక్కరాయసముద్రం: బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేద్దామని ఎంపీపీ సునీత పేర్కొన్నారు. శనివారం ఎంపీడీఓ కార్యాలయంలో బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బాల్య వివాహాల నిర్మూలనకు ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. చిన్న వయస్సులో పెళ్లి చేయడం వలన ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయన్నారు. తహసీల్దార్ మోహన్‌కుమార్, మండల స్పెషలాఫీసర్ శ్రీమన్నారాయణ, సీడీపీఓ ఉమా శంకరమ్మ, ఎంఈఓ గురుప్రసాద్, డాక్టర్లు స్వాతి లక్ష్మి, శ్రీహర్ష, యూనిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ నాగేంద్ర, ఏఓ శ్రీవాణి, ఈఓఆర్డీ దామోదరమ్మ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నార్పల: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ నాగరత్నమ్మ పేర్కొన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బాల్య వివాహాలపై సచివాలయ ఉద్యోగులకు, మహిళా పోలీసులకు, అంగన్‌వాడీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహాలతో జరిగే అనర్థాలపై ప్రతి ఒక్కరికీ అవగాహన కల్పించాలన్నారు. బాల్య వివాహాలు చేస్తున్న, వాటిని ప్రేరేపించిన వారిపై కేసులు నమోదు చేయాలన్నారు. ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి, సీడీపీఓ భారతి, సూపర్‌వైజర్ వాణిశ్రీ, మధుమాలని, ఉమాదేవి, ఏపీఎం తిప్పమ్మ తదితరులు పాల్గొన్నారు.